ఉమ్మడి జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శిగా పర్వతాలుగౌడ్

కందుకూరు,సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం(కొత్తగూడ)లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరక్టరుగా పనిచేస్తున్న ఎం.పర్వతాలుగౌడ్‌ను ఉమ్మడి రంగారెడ్డి క్రీడాసమాఖ్య జిల్లా కార్యదర్శిగా జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యాశాఖ డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను గురువారం ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.మంగరాజు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫిజికల్ డైరక్టర్లు లాలునాయక్, ఎం.ఈశ్వర్, భీక్యానాయక్, జి.జగన్, డాక్టర్ బాల్‌రాజ్, డాక్టర్ లక్ష్మణ్‌లు అభినందించారు.


షాద్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

» ఏబీవీపీ డిమాండ్.. షాద్‌నగర్‌లో ఆందోళన

షాద్‌నగర్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్‌రెడ్డి సర్కారు పడుతుందని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం షాద్‌నగర్‌లో విద్యార్థులు పెద్దఎత్తున ర్యాలీ, ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ విభాగం కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాశ్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వాలు పెట్టే భిక్ష కాదని, అది విద్యార్థుల హక్కు అని తెలిపారు. స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా రాష్ట్ర సర్కారు కాలయాపన చేస్తుందని విమర్శించారు. విద్యా శాఖను సాక్షాత్తు సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

ఉపాధ్యాయుల చేతిలో విద్యార్థుల భవిష్యత్

» చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

రంగారెడ్డి అర్బన్/ఆదిభట్ల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం 207 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి స్ఫూర్తితో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటుతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రాబోతున్నాయన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదేనని అన్నారు. సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలల పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజాపాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చామని తెలిపారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజాన్ని అందించేది కేవలం ఉపాధ్యాయులేనని అన్నారు. అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, విద్యార్థి జీవితంలో వారు పాత్ర కీలకమన్నారు. ఎమ్మెల్సీలు ఏవీఎన్‌రెడ్డి, దయానంద్ గుప్తా మాట్లాడుతూ మెరుగైన సమాజం ఉండాలంటే నాణ్యమైన విద్య ఉండాలన్నారు. కార్యక్రమములో జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రరావు, మండల విద్యాధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌మన్‌పై సస్పెన్షన్ వేటు

చౌదరిగూడ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిధిలోని తుమ్మలపల్లి సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ లైన్‌మెన్ ప్రభాకర్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. విధి నిర్వహణలో మద్యం సేవించి వీరంగం సృష్టించాడని ఉన్నతాధికారులకు అందిన సమాచారం మేరకు విచారణ చేపట్టారు. నిజ నిర్ధారణ కావడంతో అతనిపై శాఖాపరమైన చర్యలు చేపట్టి సస్పెన్షన్ వేటు వేసినట్లు డీఈ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు.

7,52,259 పరిషత్ ఓటర్లు ఫైనల్

తుది జాబితా విడుదల చేసిన అధికారులు

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల తుది ఓటర్ల, పోలింగ్ కేంద్రాల జాబితాను బుధవారం అధికారులు విడుదల చేశారు. జిల్లాలోని 21 జెడ్పీటీసీ, 230 ఎంపీటీసీ స్థానాల్లో 1,348 పోలింగ్ కేంద్రాలను ఖరారు చేశారు. దీని పరిధిలో మొత్తం 7,52,259 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తుది జాబితాను ప్రకటించారు. దీని ప్రకారం 3,76,876 పురుషులు, 3,75,355 మహిళలు, 28 మంది ఇతర ఓటర్లు నమోదై ఉన్నారు. పది మండలాలు/జెడ్పీటీసీ స్థానాల్లో పురుషుల ఓటర్ల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు.



- 21 జెడ్పీటీసీ, 230 ఎంపీటీసీ స్థానాల్లో 1,348 పోలింగ్ కేంద్రాలు ఖరారు
- 3,76,876 పురుషులు, 3,75,355 మహిళలు, 28 మంది ఇతర ఓటర్లు
- జెడ్పీ, మండల పరిషత్‌లలో ప్రదర్శించిన ఫైనల్ ఓటరు జాబితా
- 10 మండలాల్లో పురుషుల ఓటర్ల కంటే మహిళా ఓటర్లే అధికం

ఎంపీటీసీలు, పోలింగ్ స్టేషన్ల వివరాలు

మండలం	ఎంపీటీసీలు స్థానాలు	పోలింగ్ స్టేషన్లు	మండలం	ఎంపీటీసీలు స్థానాలు	పోలింగ్ స్టేషన్లు
			కొత్తూరు	06	31
			మాడ్గుల	14	85
అబ్దుల్లాపూర్‌మెట్	08	61	మహేశ్వరం	13	79
ఆమనగల్లు	05	23	మంచాల	13	75
చేవెళ్ల	10	63	మొయినాబాద్	09	55
ఫరూఖ్‌నగర్	17	89	నందిగామ	09	48
ఇబ్రహీంపట్నం	10	58	షాబాద్	15	88
జిల్లేడ్ చౌదరిగూడెం	09	45	శంషాబాద్	09	61
కడ్తాల్	10	60	శంకర్‌పల్లి	11	70
కందుకూరు	16	92	తలకొండపల్లి	12	66
కేశంపేట్	12	62	యాచారం	14	94
కొందుర్గు	08	43	మొత్తం	230	1,348

రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం ఈనెల 6న ఓటర్లు, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రకటించారు. ఈనెల 8వ తేదీన రాజకీయ పార్టీలతో అధికారులు సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈనెల 6వ తేది నుంచి 8వ తేది వరకు అభ్యంతరాలను, వినతులను స్వీకరించారు. చౌదరిగూడ, ఆమగనల్లు, ఇబ్రహీంపట్నం నుంచి పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లు, చనిపోయిన ఓటర్లను తొలగించాలని కోరుతూ మూడు అభ్యంతరాలను వచ్చాయి. వచ్చిన అభ్యంతరాలను ఈనెల 9వ తేదీన పరిశీలించారు. 10వ తేదీన ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించారు. జిల్లా ప్రజాపరిషత్, 21 మండల పరిషత్‌లో తుది ఓటరు జాబితాను ప్రదర్శించారు. పది మండలాలు/జడ్పీటీసీ స్థానాల్లో పురుషుల ఓటర్ల కంటే మహిళా ఓటర్లే

మిగతా 8వ పేజీలో...


జెడ్పీలో తుది ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు


ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్మికులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి

కేశంపేట, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికులకు రావాల్సిన నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించి, వారి సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. కేశంపేట మండల పంచాయతీ కార్మికులతో కలిసి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి, ఎంపీవో కిష్టయ్యలకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్మికులలో 90శాతం దళితులు ఉన్నారని, వచ్చే తక్కువ వేతనాలు కూడా సకాలంలో చెల్లించకుంటే కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. అలాగే కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పండగలు, వారాంతపు సెలువులు ఇవ్వాలని కోరారు. నెలకు ఒక సారి సబ్బులు, నూనెలు, సంవత్సరానికి రెండు జతల దుస్తులు, బూట్లు ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రామచంద్రయ్య, రవి, పద్మ, కృష్ణయ్య, సురేఖ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న అధికారులు

చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

» డీఆర్వో సంగీత

రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేశురామ్, వివిధ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అలైన్‌మెంట్‌ను మార్చే వరకు పోరాటం సాగిస్తాం

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్


మాట్లాడుతున్న రాంచందర్

తలకొండపల్లి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చే వరకు భూ నిర్వాసితుల పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య అన్నారు. భూస్వాములు, రియల్టర్లను కాపాడడానికి పేదల సాగు చేసుకుంటున్న భూముల మీదుగా అలైన్‌మెంట్‌ను మార్చారని ఆరోపించారు. సాగు చేసుకుంటున్న భూములు లాక్కునే ప్రయత్నం వీడకపోతే తిరుగుబాటు పోరాటాలు తప్పవని హెచ్చరించారు. తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూ నిర్వాసితులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు గుమ్మడి కురుమయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణం పాత అలైన్‌మెంట్ ప్రకారం చేపట్టాలని కోరారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి భూ నిర్వాసితులకు భరోసాను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కానుగు వెంకటయ్య, ప్రజా సంఘాల నాయకులు, గుమ్మడి కురుమయ్య, పిప్పళ్ల శివశంకర్, ప్రజాప్రతినిధులు,నాయకులు వెంకటస్వామి, లక్ష్మయ్య, పబ్బతి శ్రీను, పరమేశ్, నర్సింహ్మా రెడ్డి, యాదయ్య, రమేశ్, వెంకటేశ్, కృష్ణస్వామి, దర్మారెడ్డి, రాములు, తిరుపతయ్య, శ్రీశైలం, రాజ్‌కుమార్, కృష్ణ, జంగయ్య, రమేశ్‌బాబు, రాంచంద్రయ్య, నారయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

7



ఎన్ఐఎన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష

దంచికొట్టిన వాన



చేవెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట ఇలా..

రంగారెడ్డి అర్బన్/చేవెళ్ల/ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు నెలకొన్నాయి. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ దంచి కొట్టింది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత భారీ వర్షం కురిసింది. దంచికొట్టిన వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలయమంగా మారాయి. రహదారులు చెరువులను తలపించాయి. చేవెళ్ల మండలంలో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దాదాపు రెండు గంటల పాటు వాన కురవడంతో పంటల పొలాల్లోకి వర్షం నీరు చేరింది. అలాగే చేవెళ్ల ప్రభుత్వ బాలికల పాఠశాల గేటు వద్ద భారీగా వరద నీరు నిలిచింది. దీంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతల్లో వర్షం నీరు నిలిచింది. ఇబ్రహీంపట్నం మండలం మంగలపల్లిలో అత్యధికంగా వర్ష పాతం నమోదైంది. దీంతో రోడ్లన్నీ జలమయంగా మారి వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పట్నంలో సంతలోని కూరగాయాలు, సామగ్రి తడిసి పోయాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా మంగలపల్లిలో 86.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లో 79.3 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదైంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లిలో 24.3 మిల్లీమీటర్లు నమోదు కాగా వికారాబాద్ జిల్లా ధారూరులో 23.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కవి చంద్రశేఖర్‌కు కీర్తి పురస్కారం



తాండూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారానికి(వచన కవితల విభాగం) తాండూరుకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి కవి కోటం చంద్రశేఖర్ ఎంపికయ్యారు. తెలుగు యూనివర్సిటీ ఈ నెల 23న తేదీన చంద్రశేఖర్‌కు నగదు, పురస్కారాన్ని ప్రదానం చేస్తుందని వర్సిటీ రిజిస్ట్రార్ కోట్ల హన్మంతరావు బుధవారం పేర్కొన్నారు

ముదిరాజ్‌ల సంక్షేమానికి సర్కారు కృషి

పరిగి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ముదిరాజ్‌ల హక్కులు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ ముదిరాజ్ భవన నిర్మాణానికి రంగాపూర్‌లో ఎకరం స్థలాన్ని కేటాయించారు. బుధవారం సంఘం నాయకులకు ఎమ్మెల్యే ప్రొసీడింగ్‌ను అందజేసి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌లు ఎమ్మెల్యేను సన్మానించారు. రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. సంఘ భవన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయిస్తానని తెలిపారు. దీన్ని రాష్ట్రంలోని మోడల్‌గా నిర్మించుకుందామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.హన్మంత్, క్రిష్ణగిరిక్షేత్రం పీఠాధిపతి కృష్ణస్వామి, టి.రామస్వామి, శ్రీశైలం, పరశురాంరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, డాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.జగన్మోహన్ పాల్గొన్నారు.

యాదవ సంఘానికి స్థలం కేటాయించాలి

పరిగి నియోజకవర్గ యాదవ సంఘానికి స్థలాన్ని కేటాయించడంతోపాటు, భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని అఖిలభారత యాదవమహాసభ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. భూమి, నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. డీసీసీ ప్రధానకార్యదర్శి డాక్టర్ రాంచంద్రయ్య, సంఘంజిల్లా అధ్యక్షుడు యాదయ్య, రాముయాదవ్, మల్లేశ్, విశ్వనాథ్, నర్సింహులు, రమేశ్, సాయిబాబ, శ్రీశైలం, భాస్కర్, మల్లేశ్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తాం

కులకచర్ల: ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కులకచర్ల రైతు వేదికలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయులను సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దసరాకు డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు బీమ్‌రెడ్డి, రామకృష్ణ, మనోహరచక్రవర్తి, మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



రంగాపూర్‌లో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రామ్మోహన్‌రెడ్డి



కడా అధికారికి వినతిపత్రం ఇస్తున్న గాంధీనగర్ వాసులు

రోడ్డు నిర్వాసితులకు న్యాయం చేయాలి

కొడంగల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కొడంగల్‌లో జరుగుతున్న రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని గాంధీనగర్ వాసులు కోరారు. బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. కాలనీలోని 75మంది ఇళ్లు కోల్పోయారని, వారికి పరిహారంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బుస్స చంద్రయ్య, రమేశ్‌బాబు, మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, జగన్‌మోహన్, మొగులప్ప, శ్రీనివాస్, నియాజ్, జాహిద్, శ్రీనివాస్, ఎల్లమ్మ, లక్ష్మణ్, పకీరప్ప, వెంకటమ్మ, సాయిలు పాల్గొన్నారు.

రాంనగర్‌లో తాగునీటి సమస్య పరిష్కారం

కులకచర్ల, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంగనర్‌లో కొన్ని రోజులుగా నీటి ఎద్దడి నెలకొంది. మిషన్ భగీరథ నీరు రావడం లేదని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి బుధవారం బోరు వేయించి మోటార్ బిగించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

తహసీల్దార్ కార్యాలయ అధికారులపై ఫిర్యాదు

ధారూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ధారూరు తహసీల్దార్ కార్యాలయ అధికారులు రైతులను, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని దోర్నాలకు చెందిన మహిపాల్ బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పైసలు ఇవ్వనిదే పనులు చేయడం లేదని అన్నారు. భూభారతి సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించేందుకు కొర్రీలు పెడుతూ రైతుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని తెలిపారు. దళారులు పైరవీలు చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. అధికారుల తీరుపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరి

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): ఇళ్లల్లో పెంచుకునే కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాశ్‌రెడ్డి చెప్పారు. బుధవారం పట్టణంలోని కేఎల్లార్ వెంచర్లో బ్లూ క్రాస్ సొసైటీ సౌజన్యంతో చేపట్టిన యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి ఒక్కరు పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ చేయించాలని సూచించారు.

టీఎస్‌జీఆర్‌ఈఏ మండల యూనిట్ల ఎన్నికలు

వికారాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం(టీఎస్‌జీఆర్‌ఈఏ) మండల యూనిట్లకు ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నర్సింహారెడ్డి బుధవారం తెలిపారు. 11న తాండూరు, పరిగి మండలాలు, 13న వికారాబాద్, కొడంగల్, 17న మోమిన్‌పేట్, బషీరాబాద్, 19న యాలాల్, మర్పల్లి, 21న కులకచర్ల మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు.

నాణ్యమైన భోజనం అందించాలి

కొడంగల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్ అన్నారు. బుధవారం కొడంగల్‌లోని బాలుర పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, వంట గది, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. సమస్యలపై విద్యార్థులతో మాట్లాడారు. భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో ఆర్ఐ రాఘవేందర్, సిబ్బంది ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మోమిన్‌పేట్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ సదాశివుడు అన్నారు. మంగళవారం రాత్రి మోమిన్‌పేట్‌లో అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ సహకారంతో ఎస్సీ కాలనీలో అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమే అన్నారు. గంజాయి లేదా మత్తుపదార్థాల రవాణా, విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భూదాన్ భూముల గుర్తింపు..

తాటిపర్తి గ్రామస్తుల హర్షం

యాచారం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): యాచారం మండలంలోని తాటిపర్తిలోని సర్వే నెంబర్ 104లో గల భూములను భూదాన్‌భూమిగా రెవెన్యూ అధికారులు గుర్తించి మాకు న్యాయం చేశారని తాటిపర్తి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. 1955లో ఈ భూములను దానం చేసినప్పటి నుంచి కాస్తులో ఉన్న వీటిని భూదాన్ భూమిగా తేల్చడంపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూములను పేదలకు పట్టాలివ్వాలని అప్పటి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కొండిగారి రాములు, గీతారామస్వామి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఇబ్రహీంపట్నం ఆర్‌డీవో అనంతరెడ్డి ఈ భూములపై సమగ్ర విచారణ చేసి భూదాన్‌భూమిగా తేల్చి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి పేదలకు న్యాయం చేశారన్నారు. ఈ విషయంలో మాకు న్యాయం చేయాలని భూదాన్‌భూమి సాగు చేసుకుంటున్న మేమంతా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుస్తామని తెలిపారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

కాగా తాటిపర్తి గ్రామంలో భూదాన్‌భూమి పట్టాభూమిగా తప్పుడు రికార్డులు నమోదు చేసి ఫార్మాసిటీ కోసం సేకరించడం దారుణమని గ్రామస్తులు చెప్పారు. పట్టాభూమిగా చూపి పరిహారం కాజేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. అధికారులను మచ్చిక చేసుకొని కొంతమంది నాయకులు పరిహారం పొందారని, దీనిపై కలెక్టర్ సమగ్రంగా విచారణ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు డబ్బు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టాభూమి కాదు భూదాన్‌భూమి అని తెలిసినా పరిహారం ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



తాటిపర్తిలోని భూదాన్‌భూమి

సీఎం రేవంత్‌ను కలుస్తాం



భూదాన్‌భూమిని పట్టాభూమిగా ప్రభుత్వానికి చూపి ఫార్మాసిటీ కోసం సేకరించిన అప్పటి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డికి వివరిస్తాం. ఈ భూమి విషయమై కోదండరెడ్డితో కలిసి హెచ్‌ఆర్‌సీలో కూడా ఫిర్యాదు చేసిన అంశం సీఎంకు వివరిస్తాం. ఈ భూమిని పట్టాభూమిగా చూపి డబ్బు కాజేసిన నాయకులపై, వాటిని చెల్లించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎంను కోరతాం. ఆర్‌డీవో అనంతరెడ్డి మేలు మరువలేనిది.

డి.రమేష్, మాజీ సర్పంచ్ తాటిపర్తి

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జాతీయ న్యాయసేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబరు 13న జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ కేసుల పరిష్కారానికి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణితో కలిసి మాట్లాడారు. సెప్టెంబరు 13న (రెండవ శనివారం) జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఇదివరకు కోర్టు ముందుకు రాని కేసులు కానీ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే వేదికే ఈ లోక్‌అదాలత్ అని తెలిపారు. లోక్‌అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసు లోక్‌అదాలత్‌కు పంపబడి ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే అప్పటికే కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా తిరిగి చెల్లించబడుతుందన్నారు. రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్, ఎలక్ట్రిసిటీ, చెక్కు బౌన్స్ కేసులతో పాటు ఇతర రాజీకి వీలున్న కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్, పక్కన శ్రీవాణి

ట్రిపుల్‌ఆర్ నిర్మాణంపై ఆందోళన వద్దు

● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రింగ్ రోడ్డు నిర్మాణం జరిగితే షాద్‌నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, దానిని అడ్డుకునే ప్రయత్నాలను మానుకోవాలని సూచించారు. ఈమేరకు బుధవారం చౌదరిగూడ మండలానికి చెందిన కొందరు రైతులు తమ గ్రామం మీదుగా ట్రిపుల్‌ఆర్ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం రైతులు కొంత భూమి ఇవ్వాల్సి వస్తుందని, దీనివల్ల వారి వారి ప్రాంతాల్లో ఉన్న భూముల ధరలు కూడా మరింత రెట్టింపయ్యే అవకాశం ఉంటుందని, ప్రభుత్వం పరిహారం కూడా చెల్లిస్తున్నందున అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. రైతులు మాట్లాడుతూ రింగురోడ్డు వల్ల ఎకరం, రెండెకరాలు ఉన్నవారు కూడా భూమిని కోల్పోతే జీవనాధారం ఉండదని ఎమ్మెల్యేకు వివరించారు. వనంపల్లి మీదుగా రింగ్‌రోడ్డు నిర్మాణం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ చౌదరిగూడ మండలాధ్యక్షుడు రాజు, బీసీసెల్ చైర్మన్ చంద్రశేఖర్‌తో పాటు దేవునిపల్లి సుధాకర్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యేను కలిసినవారిలో ఉన్నారు.

మార్కింగ్‌ను మార్చాలి

వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించతలపెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్‌ను మార్చాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం చించోడ్, అయ్యవారిపల్లి గ్రామ రైతులతో కలిసి ఫరూఖ్‌నగర్ మండల తహసీల్దార్ నాగయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎన్.రాజు మాట్లాడుతూ ట్రిపుల్‌ఆర్ నిర్మాణం కోసం గతంలో సర్వేనెంబర్ 427లో సర్వే చేపట్టారని, ప్రస్తుతం అలైన్‌మెంట్‌ను మారుస్తూ సర్వేనెంబర్లు 486 నుంచి 499, 504 నుంచి 689కు మార్చారని తెలిపారు. తద్వారా ఆయా గ్రామాల సన్న, చిన్నకారు రైతులు 300 మంది వరకు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఈ సర్వే నెంబర్ల ప్రకారం నిర్మాణం చేపడితే చించోడ్, అయ్యవారిపల్లిలో ఎకరం భూమి కూడా మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీను నాయక్, సుదర్శన్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శంకర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు



ప్రజావైద్యశాలను సీజ్ చేస్తున్న జిల్లా వైద్యశాఖ అధికారులు

ప్రజావైద్యశాలపై కొరడా

● సీజ్‌ను తొలగించి యథేచ్ఛగా ఆసుపత్రి నిర్వహణ

● మరోసారి సీజ్ చేసిన అధికారులు

రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అనుమతి లేని క్లినిక్‌లపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. బుధవారం చేవెళ్ల మండలంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా బుధవారం చేవెళ్లలోని ప్రజావైద్యశాలను డిప్యూటీ డీఎంహెచ్‌వ నాగేంద్రబాబు, మొయినాబాద్ వైద్యాధికారి డాక్టర్ అన్నపూర్ణ సీజ్ చేశారు. అనంతరం అధికారులు వివరాలను వెల్లడించారు. మార్చి 29వ తేదీన చేవెళ్ల మండలం కేసారానికి చెందిన కళ్లెంల నర్సింహులు (53) ప్రజావైద్యశాలలో ఆపరేషన్ వికటించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు కె.శ్రీకాంత్ మే 29వ తేదీనా స్థానిక పీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు విచారణ చేపట్టి అప్పట్లో ఆసుపత్రిని సీజ్ చేసినట్లు చెప్పారు. ఆసుపత్రి నిర్వాహకులు ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి యథేచ్ఛగా సీజ్ తొలగించి ప్రస్తుతం ప్రజావైద్యశాల కొనసాగిస్తున్నట్లు వైద్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిందన్నారు. డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు బుధవారం తనిఖీ చేయడం జరిగిందని, ఆసుపత్రిని పరిశీలించగా సీజ్ తొలగించి ఉందని తెలిపారు. వెంటనే ఆసుపత్రిని తిరిగి సీజ్ చేయడం జరిగిందని, మరోసారి సీజ్‌ను తొలగిస్తే... క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని అధికారులు హెచ్చరించారు.

బొంకూరువాగు నుంచి ఇసుక రవాణా

తాండూరు రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొంకూరు శివారులోని కాగ్నా నది నుంచి కొందరు రాత్రివేళల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. బొంకూరు యువకులు గమనించి బుధవారం ఇసుక ట్రాక్టర్లను ఆపారు. కాగ్నా నది నుంచి 10 నుంచి 12 ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అర్ధరాత్రి రుక్నాపూర్, మండాపూర్, రేగొండి తదితర ప్రాంతాల వారు ఇసుకను తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక ట్రాక్టర్లపై మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి వద్దకు వెళ్లి ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు.

లైన్‌మెన్ వేతనాలు ఏఈల ఖాతాలోకి...

● క్లరికల్ ఎర్రర్‌తో వేతనాలు చెల్లింపుల్లో జాప్యం

తాండూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రతి నెల 1, 2వ తేదీల్లో విద్యుత్ సిబ్బందికి అందే వేతనాల్లో నియోజకవర్గ ఉద్యోగులకు జాప్యం అయింది. అకౌంటెంట్ క్లరికల్ ఎర్రర్ వల్ల వేతనాల్లో జాప్యం జరిగింది. సిబ్బంది, లైన్‌మెన్ వేతనాలు ఇంజినీరింగ్ అధికారుల ఖాతాల్లో పడ్డాయి. దీంతో 150 మంది ట్రాన్స్‌కో ఉద్యోగులకు వేతనాలందలేదు. తప్పును గ్రహించిన అకౌంట్స్ అధికారులు, బ్యాంకు సిబ్బంది ఈ నెల 12లోగా సరి చేస్తామని అధికారులకు హామీ ఇచ్చారు. ఇకపై పొరపాట్లు జరగకుండా చూస్తామని వివరణిచ్చారు.

బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

ఘట్‌కేసర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని వార్డుల్లో బతుకమ్మ ఆడే స్థలాల్లో సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను 3వ వార్డు మాజీ కౌన్సిలర్ బొక్క సంగీతాప్రభాకర్‌రెడ్డి బుధవారం కోరారు. వారం రోజుల్లో బతుకమ్మ సంబరాలు మొదలవుతాయని, ఇప్పటి నుంచే శానిటేషన్ పనులు, లైటింగ్, భూమి చదును, బతుకమ్మ ఆడేచోట సౌండ్ సిస్టం ఏర్పాటు తదితర చర్యలు చేపట్టాని కోరారు. అలాగే ఎన్‌ఎఫ్‌సీనగర్, చందుపట్లగూడ, బొక్కోనిగూడ, వివిధ కాలనీల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని తెలిపారు. పిల్లలు, మహిళలను కురుస్తున్నాయని, కుక్కలను వేరే చోటకు తరలించాలని అధికారులను ఆమె కోరారు.


చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

అభివృద్ధిని అడ్డుకుంటున్న విపక్షాలు

ఆమనగల్లు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అభివృద్ధిని అడ్డుకోవడమే విపక్షాలు పనిగా పెట్టుకున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజా విశ్వాసం కోల్పోయి అధికారానికి దూరమైన బీఆర్ఎస్ నాయకులు అక్కసుతో ప్రభుత్వంపై విష ప్రచారాలకు ఒడిగడుతున్నారని మండిపడ్డారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల్లో బుధవారం ఎమ్మెల్యే పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పనులు వేగవంతంగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో 20 నెలల్లో కల్వకుర్తి ప్రాంతం ఎంతో ప్రగతి సాధించిందని కసిరెడ్డి చెప్పారు. విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధిలో ప్రజలంతా ప్రభుత్వంతో కలిసి రావాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మరోమారు ఘన విజయం సాధిస్తుందని కసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు దోకూరు ప్రభాకర్‌రెడ్డి, బీచ్యనాయక్, జగన్, మానయ్య, నాయకులు వెంకటేశ్వర్‌రావు, కాలె మల్లయ్య, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తాళ్ల రవీందర్, విజయ్‌రాథోడ్, సూదిని కొండల్ రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షీ టీం అవగాహన

దోమ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి):మండలంలోని బడెంపల్లి జెడ్పీ పాఠశాలలో బుధవారం పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇన్‌చార్జి నర్సిములు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ, పోక్సో యాక్ట్, డయల్ 100, 181, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటి పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన వంటి వాటిపై వివరించారు. హెచ్‌ఎం శివప్రసాద్, టీచర్లు, షీ టీం ప్రతినిధి సావిత్రి పాల్గొన్నారు.


డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

వ్యాసరచనతో వ్యక్తీకరణ, నైపుణ్యాల మెరుగు

కొడంగల్ రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వ్యాసరచన పోటీలతో విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ, లేఖన నైపుణ్యాలు మెరుగవుతాయని కొడంగల్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీ సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో కళాశాల ఐక్యూఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ రచనకు బంగారు పతకాన్ని ప్రదానం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ టి.రాంబాబు, అధ్యాపకులు నర్సిములు, టి.రమేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూరులో కమిషనర్ మార్నింగ్ వాక్

తాండూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): తాండూరులో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు బుధవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ యాదగిరి అధికారులు, సిబ్బందితో మార్నింగ్ వాక్ నిర్వహించారు. బసవన్నకట్ట సమీపంలో ఉన్న పాత కూరగాయల మార్కెట్ సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికుల అటెండెన్స్‌ను పరిశీలించారు. అభివృద్ధి పనులపై మున్సిపల్ డీఈ, ఏఈలు, సిబ్బందితో సమీక్షించారు. కార్యక్రమంలో మేనేజర్ నరేందర్‌రెడ్డి, డీఈఈ మణిపాల్, ఏఈ ఖాజా హుస్సేన్, హృదయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమేశ్‌కుమార్, వెంకటయ్య పాల్గొన్నారు.

'అలైన్‌మెంట్'ను మార్చాలి : రైతులు


దీక్షలో భూ నిర్వాసితులు, నాయకులు

కడ్తాల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): తరాలుగా సాగుచేసుకొని జీవనం పొందుతున్న పచ్చటి పంట పొలాల మీదుగా నిర్మిస్తున్న 765 హై టెన్షన్ విద్యుత్ టవర్ల నిర్మాణ పనులు నిలిపివేసి.. లైన్ అలైన్‌మెంట్‌ను మార్చాలని రైతుల కోరారు. ఈమేరకు కడ్తాల మండల కేంద్రంలో భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 3వ రోజుకు చేరాయి. వివిధ పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించారు. దీక్షలో మక్తమాదారం గ్రామానికి చెందిన భూనిర్వాసితులు నాగేశ్, శ్రీనివాస్, గణేశ్, శివకుమార్, పవన్‌యాదవ్‌లు కూర్చున్నారు. కడ్తాల రజక సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య దీక్షలను ప్రారంభించారు. డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, వివేకానంద యూత్ అధ్యక్షుడు మాధవులు, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణలు శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. రాములు, పెంటారెడ్డి, రాజేందర్ యాదవ్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం


మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌ను సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

యాచారం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలనిచ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలను అత్యధిక సంఖ్యలో దక్కించుకునేందుకు ప్రతీ కార్యకర్త శ్రమించాలని భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ మండల నాయకులకు సూచించారు. బుధవారం బీజేపీ యాచారం మండలాధ్యక్షుడు విజయ్‌నాయక్, మాజీ అధ్యక్షుడు తాండ్ర రవీందర్ తదితరులు నగరంలో బూర నర్సయ్యగౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. యూరియా విషయంలో కొందరు నాయకులు కేంద్ర ప్రభుత్వంపై నిందలేయడం మంచిది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందన్నారు. నాయకులు గోగికార్ రమేష్, నాగటి యాదయ్య, జగదీష్‌యాదవ్, నర్సింహ, బీరప్ప తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తత తప్పనిసరి


సిబ్బందితో మాట్లాడుతున్న డీపీవో జయసుధ

దుద్యాల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని డీపీవో జయసుధ సూచించారు. బుధవారం దుద్యాల మండలంలోని పోలెపల్లిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి ట్యాంకుల వద్ద బట్టలు ఉతకడం చేయరాదన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పౌష్టికాహారం సక్రమంగా అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలెపల్లి, హకీంపేట్, ఈర్లపల్లి గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈర్లపల్లి పంచాయతీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీవో సత్యనారాయన, వైద్యాధికారిణి వందన, జీహెచ్‌ఎం శంకర్, పంచాయతీ కార్యదర్శులు రాధిక, ఆనందం, సూర్య ప్రకాశ్, అంగన్‌వాడీ టీచర్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బహుజనులకు న్యాయం


మాట్లాడుతున్న ఇబ్రహీం శేఖర్

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి వస్తేనే బహుజనులకు న్యాయం జరుగుతుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ అన్నారు. షాద్‌నగర్‌లోని సాయిరాజా ఫంక్షన్ హాలులో బుధవారం బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశానికి శేఖర్ హాజరై మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు బహుజనులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. బహుజనులకు అన్యాయం జరిగినప్పుడు ఆ మూడు పార్టీల ఎమ్మెల్యేలు మాట్లాడడం లేదని, వాటిని ఓడించి, బీఎస్పీని గెలిపించడానికి బహుజనులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. అధికార దాహం కోసం కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. బహుజనులందరూ బహుజన సమాజ్ పార్టీకి ఓటువేసి అధికారం పొందాలని శేఖర్ పిలుపునిచ్చారు. నాయకులు దాగిళ్ళ దయానంద్ రావు, బోయిని చంద్రశేఖర్‌ముదిరాజ్, దొడ్డి శ్రీనివాస్, గుండెల ధర్మేంధర్, అనంత రాములు, గ్యార మల్లేష్, గడ్డం జనార్ధన్, గుండేటి నర్సింహులు, సొంటె శ్రీనివాస్, తుప్పరి కుమార్, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

నెలలు దాటుతున్నా.. తప్పని పడిగాపులు


మంచాల : యూరియా బస్తా కోసం క్యూలో రైతులు

యాచారం/మంచాల/కేశంపేట/తాండూరు రూరల్/పరిగి/కులకచర్ల/కోట్‌పల్లి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతులు గంటల తరబడి పడిగాపులు కాచినా.. ఒక్క బస్తా కూడా దొరకడం లేదని వాపోతున్నారు. యాచారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 150 మంది రైతులు బుధవారం ఉదయం 8గంటలకు యాచారం సొసైటీకి చేరుకున్నారు. యూరియా కావాలని, ఇంకెప్పుడు ఇస్తారని సొసైటీ అధికారులను ప్రశ్నించారు. రైతులు ఆందోళన చేస్తారని పసిగట్టిన వ్యవసాయాధికారులు రైతువేదికలోకి రప్పించారు. బస్తాల్లో ఉండే యూరియా కంటే నానోయూరియా వాడాలని వివరించే వీడియోను చూపిశాంతింపజేశారు. తీరా సాయంత్రం నాలుగు గంటలకు రైతులంతా వెళ్లిపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే యూరియా లోడ్ వస్తుందన్న సమాచారంతో బుధవారం తెల్లవారుజామునుంచే మంచాల పీఏసీఎస్ ఎదుట రైతులు పడిగాపులు కాశారు. ఉదయం 7గంటలకు 400 బస్తాలు వచ్చాయి. అన్నదాతలంతా ఒక్కసారిగా ఎగబడ్డారు. గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. క్యూలైన్లో నిల్చోబెట్టి ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేశారు. అలాగే కేశంపేట మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్‌కు 440 బస్తాల యూరియా వచ్చింది. విషయం తెలుసుకున్న రైతులు ఒక్కసారిగా పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పోలీసుల పర్యవేక్షణలో యూరియా బస్తాలు పంపిణీ చేశారు. అయితే పూర్తి చివర నిలిచి ఉన్న రైతులకు యూరియా అందకపోవడంతో నిరాశగా వెళ్లిపోయారు. మండలంలోని కొత్తపేట ప్యాక్స్‌కు నేడు(గురువారం) యూరియా వస్తుందని ఏవో శిరీష తెలిపారు.


తాండూరు రూరల్ : రైతులకు అరటిపండ్లు పంపిణీ చేస్తున్న శుభప్రద్‌పటేల్

యూరియా సరఫరాలో ప్రభుత్వాలు విఫలం

రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఎస్.శుభప్రద్ పటేల్ అన్నారు. బుధవారం ఎల్మకన్నె సొసైటీ రైతులు యూరియా కోసం బారులుతీరారు. శుభప్రద్ రైతుల వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆకలితో ఇబ్బంది పడుతున్న రైతులకు అరటి పండ్లు అందజేశారు. అనంతరం రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లాలోనే యూరియా కొరత ఏర్పడితే మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ సీజన్‌లోనే బఫర్‌స్టాక్ పెట్టి ఎరువుల కొరత లేకుండా చూశారన్నారు. కాగా 450 బస్తాల యూరియాను ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున ఇన్‌చార్జి ఏడీ కొమరయ్య, సీఈవో శ్రీనివాస్, అడిషనల్ సీఈవో చంద్రారెడ్డి అందజేశారు. పరిగిలోని షాపుల వద్ద రైతులు గంటల తరబడి లైన్లో నిల్చున్నారు. చాలా మంది బస్తాకూడా దొరకలేదు. ఆగ్రోస్, లక్ష్మీ ఏజెన్సీ వద్ద ఒక్కో రైతుకు ఒక్క బస్తా ఇచ్చారు. గంటల వ్యవధిలోనే స్టాక్ అయిపోయింది. ఒక్కోబస్తానే ఇస్తున్నారని, ఇదీ నానో యూరియా తీసుకుంటేనే ఇస్తున్నారని రైతులు ఆరోపించారు. కులకచర్ల మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపులో 300 బస్తాల యూరియా పోలీసు బందోబస్తు మధ్య ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. కోట్‌పల్లి మండలం బార్వాద్, మోత్కుపల్లి రైతు వేదికల వద్ద వద్ద రైతులు బారులు తీరారు. 200 బస్తాలు మాత్రమే రాగా అందుకు మూడింతల మంది రైతులొచ్చారు. కొందరికి యూరియా అందక ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవో కరుణాకర్‌రెడ్డి, ఏఈవో సందీప్, మరో రెండుమూడు రోజుల్లో వస్తుందని రైతులను సముదాయించి పంపారు.


కేశంపేట : మన గ్రోమోర్ సెంటర్ ఎదుట బారులు తీరిన రైతులు

బియ్యం పక్కదారి పట్టించిన ఇద్దరి అరెస్ట్

- రిమాండ్ విధించిన కోర్టు
- నిందితులను పోలీసు కస్టడీకి కోరిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి


నిందితులు సంతోష్‌కుమార్, వెంకటేశ్

తాండూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కృష్ణసాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును లీజుకు తీసుకొని ప్రభుత్వం సరఫరా చేసిన వడ్లను, బియ్యాన్ని బ్లాక్‌లో అమ్మేసుకున్న సంతోష్‌కుమార్, వెంకటేశ్ అనే ఇద్దరిని బుధవారం పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు వారికి రిమాండ్ విధించింది. అయితే వారిని పోలీసు కస్టడీకివ్వాలని కోరినట్టు తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నారంలో రవీందర్‌గౌడ్‌కు చెందిన రైస్ మిల్లును తాండూరుకు చెందిన అవిటి సంతోష్‌కుమార్ 2022లో లీజుకు తీసుకున్నాడన్నాడు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొన్న వడ్లను సంతోష్ మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉండగా గోదాంలకు చేర్చకుండా అమ్మేసుకున్నాడన్నారు. 2022-23లో 142 క్వింటాళ్లు, 2023-24లో 17,265క్వింటాళ్ల వడ్లను పక్కదారి పట్టించారన్నారు. నిబంధనల మేరకు మిల్లు ఓనర్ రవీందర్‌గౌడ్‌కు సివిల్ సప్లయీస్ శాఖ రూ.6.39కోట్ల పెనాల్టీ విధిస్తూ నోటీసిచ్చిందని డీఎస్పీ తెలిపారు. లీజుకు తీసుకున్న సంతోష్‌కుమార్, అతడి పార్ట్‌నర్ వెంకటేశ్, సంతోష్‌కుమార్ భార్య శ్వేతలు బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లకు తరలించారని రవీందర్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశాడన్నారు. కేసు పరిష్కారానికి సంతోష్‌కుమార్, వెంకటేశంలు రవీందర్‌గౌడ్‌కు రూ.5.1కోట్ల విలువైన మూడు చెక్కులివ్వగా అవి బౌన్స్ అయ్యాయని డీఎస్పీ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చామని, మరింత విచారణకు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని కోరినట్లు డీఎస్పీ వివరించారు.

జీపీ కార్మికులకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలి


మహాసభలో మాట్లాడుతున్న గ్యార పాండు

కడ్తాల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని గ్రామ పంచాతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు ప్రతీనెల ఖాతాలలో డబ్బులు వేయాలని కోరారు. కడ్తాలమండల కేంద్రంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ పెంటయ్య అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్మికుల మండల మహాసభ నిర్వహించారు. సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఎంపీడీవో సుజాతకు సమస్యల పరిష్కారంపై వినతిపత్రం అందజేశారు.

నూతన కమిటీ ఏర్పాటు

సీఐటీయూ మండల కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆశీర్వాదం, కోశాధికారిగా కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా బీమమ్మ, అంజమ్మ, సహాయ కార్యదర్శులుగా కార్యనాయక్, బండి కృష్ణయ్య, సభ్యులుగా నర్సింహ, అంజమ్మ, రాములు, చెన్నయ్య, దశరథం, రవి, లక్ష్మయ్య, చిట్టెమ్మ, తదితరులున్నారు.

యూరియా కొరత తీర్చకపోవడం సిగ్గు చేటు


మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్

మర్పల్లి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం మర్పల్లిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ రాష్ట్రస్థాయి జనతా గ్యారెజ్‌గా మారినట్లే మర్పల్లిలోని కార్యాలయం కూడా ప్రజాసమస్యలకు పరిష్కారానికి జనతా గ్యారెజ్‌లా పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన స్పీకర్ ప్రసాద్‌కుమార్‌పై రాజకీయాలు మాట్లాడటం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మధుకర్, బీఆర్ఎస్ నాయకులు బట్టు రమేశ్, మోహన్‌రెడ్డి, గఫార్, శ్రీకాంత్, అశోక్, శ్రీనివాస్, రాజన్న, వెంకటేశ్, జైపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మోమిన్‌పేట్/పూడూరు/వికారాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఈ నెల 13న వికారాబాద్‌లోని జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మోమిన్‌పేట్ సీఐ వెంకట్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులు వివాదాలు, మోటార్ వాహన ప్రమాదాల కేసులు, కుటుంబ వివాదాలు, క్రిమినల్ కేసులు, ఇతర రాజీపడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చన్నారు. పూడూరు మండలం చెన్‌గోముల్ ఎస్ఐ భరత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌తో రాజీపడదగిన కేసులను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. రాజీ మార్గమే రాజమార్గమని వికారాబాద్ సీఐ భీమ్‌కుమార్ అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ఈ నెల 13న జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని తెలిపారు. పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

ఆమనగల్లు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్లు బ్లాక్ అధ్యక్షుడు దరువుల శంకర్, గౌరవాధ్యక్షుడు రాచాలపల్లి నర్సింహ, సమన్వయ కమిటీ అధ్యక్షుడు యూనుస్‌లు కోరారు. ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం మహాసభల విజయవంతంపై సన్నాహక సమావేశం దరువుల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొన్నారు. మహాసభలకు సంబంధించి రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ ముందుకు సాగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర నాయకుడు మస్న ఆనంద్‌కుమార్, జిల్లా నాయకులు కోట్ల వెంకటేశ్, చప్పిడి తిరుపతి, తూర్పు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

చేవెళ్ల, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు మాల చందు తెలిపారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వివిధ కళాశాలల్లో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీలు వేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కాలయాపన చేయడం, ప్రస్తుత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. అనంతరం వివిధ కళాశాలల్లో నూతన కమిటీలను నియమించి నియామకపత్రాలను అందించారు. నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

నియోజకవర్గానికి నాలుగు నీటిశుద్ధి కేంద్రాలు

- మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి


అధికారులతో మాట్లాడుతున్న సబితాఇంద్రారెడ్డి


మహేశ్వరం/కందుకూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మహేశ్వరం నియోజకవర్గానికి నాలుగు నీటి శుద్ధి కేంద్రాలు మంజూరయ్యాయని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల, మీర్‌పేట్, నంద చెరువుల వద్ద నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు రూ.1,31,93 కోట్ల నిధులు విడుదలయ్యాయని తెలిపారు. నీటిశుద్ధి కేంద్రాల పనులను వీలైనంత త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

చాకలి ఐలమ్మకు ఎమ్మెల్యే నివాళి

తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శణీయమని ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని తుక్కుగూడలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యు.శ్రీనివాస్, జెల్లల లక్ష్మయ్య, రవినాయక్, రాజు తదితరులు ఉన్నారు.

నేడు కందుకూరులో పర్యటన

కందుకూరు మండలంలోని సాయిరెడ్డిగూడ, ఉట్లపల్లి ముచ్చర్ల గ్రామాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి నేడు(గురువారం) ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి రానున్నట్లు పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మన్నె జయేందర్‌ముదిరాజ్ తెలిపారు. ఉదయం 10గంటలకు సాయిరెడ్డిగూడ, 11గంటలకు ముచ్చర్ల, 12గంటలకు ఉట్లపల్లి గ్రామాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్, వైస్‌చైర్మన్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు సకాలంలో హాజరుకావాలని కోరారు.


పోషక మాసోత్సవాలలో ఎన్ఐఎన్ అసిస్టెంట్‌ప్రొఫెసర్ శిరీష

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎన్ఐఎన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష

కడ్తాల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పోషకాహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడుతుందని జాతీయ పౌష్టికాహార పరిశోధన సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష అన్నారు. చిరుధాన్యాలు రోజువారి ఆహారంలో విధిగా తీసుకోవాలని ఆమె సూచించారు. కడ్తాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంఅ ఆమె మాట్లాడుతూ.. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. శారీరక శ్రమకోసం వ్యాయామం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయ, ఎన్ఐఎన్ బృందం సభ్యులు వంశీకృష్ణ, సప్తదీపగోష్, జాన్వి, కుజిత పోలకల, యంగ్ ఎర్త్‌లీడర్స్ ప్రోగ్రామ్ జిల్లా కో-ఆర్డినేటర్ రజనీకాంత్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లావ్యాప్తంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. భూమి కోసం, పేదల భుక్తి కోసం. పెత్తందారులపై అలుపెరుగని తిరుగు బాటు చేసిన చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆమె పోరాట పటిమను కొనియాడారు.



మాడ్గుల : నివాళులర్పిస్తున్న నాయకులు



కడ్తాల : ఐలమ్మ చిత్రపటం వద్ద నాయకుల నివాళి..



ఇబ్రహీంపట్నం : సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో..



శంషాబాద్ రూరల్ : వర్ధంతిలో నాయకులు



షాద్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, రజక సంఘం నాయకులు

చేవెళ్ల : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు





శంషాబాద్ : నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



శంకర్‌పల్లిలో..

7,52,259 పరిషత్ ఓటర్లు ఫైనల్

(ఐదో పేజీ తరువాయి)

అధికంగా ఉన్నారు. ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు.

ఫరూక్‌నగర్‌లో అత్యధికం..

మండల పరిషత్ ఓటర్లలో అత్యధికంగా ఫరూక్‌నగర్‌లో ఉన్నారు. ఇక్క 51,104 మది ఓటర్లు ఉన్నారు. దీని తర్వాత స్థానంలో యాచారం మండలం పదిలం చేసుకుంది. ఈ మండలంలో 50,195 ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా ఆమనగల్లులో 14,712 మంది ఓటర్లు ఉన్నారు.

10 మండలాల్లో మహిళలే అధికం..

జిల్లాలో 21 జడ్పీటీసీ, 230 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. అందులో 10 మండలాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. ఈ మండలాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలను నిర్ణయించేది వీరి పాత్ర కీలకం. శంకర్‌పల్లి మండలంలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈ మండలంలో మొత్తం 37,798 మంది ఓటర్లు ఉండగా, అందులో 18,709 మంది పురుషులు, 19,089 మంది మహిళలు ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 382 మంది అధికంగా ఉన్నారు. ఫరూక్‌నగర్ మండలంలో మొత్తం 51,104 మంది ఓటర్లు ఉండగా.. అందులో 25,396 మంది పురుషులు, 25,704 మంది మహిళలు ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 308 మంది ఎక్కువగా ఉన్నారు. యాచారం మండలంలో మొత్తం 50,195 మంది ఓటర్లు ఉండగా.. పురుషులు 24,973మంది, మహిళలు 25,221 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 248 మంది ఎక్కువగా ఉన్నారు. మహేశ్వరం మండలంలో మొత్తం 44,588 మంది ఓటర్లు ఉండగా.. పురుషులు 22,233 మంది, మహిళలు 22,351 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 118 మంది అధికంగా ఉన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో మొత్తం 35,585 మంది ఓటర్లు ఉండగా.. 17,740 మంది పురుషులు, 17,841 మంది మహిళలు ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 101 మంది ఎక్కువగా ఉన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం 31,835 మంది ఓటర్లు ఉండగా.. 15,780 మంది పురుషులు, 16,053 మంది మహిళలు ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 273 మంది ఎక్కువగా ఉన్నారు. కేశంపేట మండలంలో మొత్తం 36,947 మంది ఓటర్లు ఉండగా.. 18,316 మంది పురుషులు, 18,631 మంది మహిళలు ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 315 మంది అధికంగా ఉన్నారు. కొందుర్గు మండలంలో మొత్తం 23,659 మంది ఓటర్లు ఉండగా.. 11,680 మంది పురుషులు, 11,979 మంది మహిళలు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 299 మంది అధికంగా ఉన్నారు. అదేవిధంగా నందిగామ మండలంలో మొత్తం 27,561 మంది ఓటర్లు ఉండగా వీరిలో 13,732 మంది పురుషులు, 13,826 మంది మహిళలు ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 94 మంది అధికంగా ఉన్నారు. శంషాబాద్ మండలంలోని మొత్తం 33,313 మంది ఓటర్లు ఉండగా.. 16,488 మంది పురుషులు, 16,825 మంది మహిళలు ఉన్నారు. అయితే, పురుషుల కంటే మహిళలు 337 మంది ఎక్కువగా ఉన్నారు.

బీసీ రిజర్వేషన్లపై చర్చ..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జోరుగా చర్చ నడుస్తోంది. ఈ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటం, ఇటు హైకోర్టు ఆదేశాల మేరకు ఈనెల 30లోపు ఎన్నికలు పూర్తి చేయడం వంటి అంశాలు అధికార పార్టీకి సవాల్‌గా మారాయి. దీనిపై ప్రభుత్వం ఏ విధంగా ముందుకెళుతుందన్న దానిపై చర్చ జరుగుతోంది.

పరిషత్‌లో తుది ఓటరు జాబితా ఇదే..

మండలం/జడ్పీటీసీ	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
అబ్దుల్లాపూర్‌మెట్	17,740	17,841	04	35,585
ఆమనగల్లు	7,401	7,311	0	14,712
చేవెళ్ల	17,731	17,706	01	35,438
ఫరూక్‌నగర్	25,396	25,704	04	51,104
ఇబ్రహీంపట్నం	15,780	16,053	02	31,835
జిల్లేడ్ చౌదరిగూడెం	13,020	12,845	04	25,869
కడ్తాల్	17,489	16,621	02	34,112
కందుకూరు	25,865	25,841	0	51,706
కేశంపేట్	18,316	18,631	0	36,947
కొందుర్గు	11,680	11,979	0	23,659
కొత్తూరు	8,454	8,358	01	16,813
మాడ్గుల	22,780	21,898	0	44,678
మహేశ్వరం	22,233	22,351	04	44,588
మంచాల	20,477	19,443	0	39,920
మొయినాబాద్	15,280	14,969	01	30,250
నందిగామ	13,732	13,826	03	27,561
షాబాద్	24,208	24,109	01	48,318
శంషాబాద్	16,488	16,825	0	33,313
శంకర్‌పల్లి	18,709	19,089	0	37,798
తలకొండపల్లి	19,124	18,734	0	37,858
యాచారం	24,973	25,221	01	50,195
మొత్తం	**3,76,876**	**3,75,355**	**28**	**7,52,259**

తుది జాబితాల ప్రదర్శన

ఆమనగల్లు/కడ్తాల్/తలకొండపల్లి/కందుకూరు/శంషాబాద్ రూరల్/యాచారం/కేశంపేట , సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల తుదిజాబితాలను బుధవారం ఎంపీటీసీల వారిగా తుది జాబితా ప్రదర్శించారు. మండల పరిషత్‌కార్యాలయాలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల తుది జాబితాలను ఎంపీడీవో లు మాధురి, సుజాత, శ్రీకాంత్‌లు విడుదలచేశారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రదర్శించారు. తుది జాబితాను విడుదల చేసినట్లు కందుకూరు ఎంపీడీవో సరిత తెలిపారు. శంషాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు ఓటరు తుది జాబితా విడుదల చేశారు. యాచారం మండల పరిషత్ కార్యాలయంతో పాటు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీవో రాధారాణి. ఎంపీవో శ్రీలత చెప్పారు. కేశంపేటలో ఓటరు లిస్టు, పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రదర్శించినట్లు ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి, ఎంపీవో కిష్టయ్యలు ప్రకటించారు.



శంషాబాద్ రూరల్ : తుది జాబితా విడుదల చేస్తున్న అధికారులు



శ్రీరాములు యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రోడ్డు పనులకు కేంద్రం నిధులు

కందుకూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి (అవేర్) నుంచి తిమ్మాపురం వరకు నూతనంగా బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కేంద్రం నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ తెలిపారు. ఈమేరకు బుధవారం మండలంలోని లేమూరు, తిమ్మాపురం గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు ఆయనకు వినతి పత్రం ఇచ్చారు. ప్రజల అవసరాలకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు పనిచేస్తుందని ఆయన తెలిపారు. నూతనంగా నిర్మించనున్న రోడ్డుతో లేమూరు, తిమ్మాపురం, చామగడ్డ, బైరాగిగూడ, రాచులూరు తదితర గ్రామాల ప్రజలకు ప్రయాణం సౌకర్యంగా ఉంటుందన్నారు. నిధుల మంజూరుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. నాయకులు బండ ఆంజనేయులు, ఎడ్ల వెంకటేష్, శివప్రసాద్, మహేష్, పి.శివ, యాద గిరిరెడ్డి, తదితరులు ఆయన్ను కలిశారు.

మా పొలాలను రక్షించండి



డీటీకి వినతిపత్రం ఇస్తున్న రైతులు

కొందుర్గు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తంగెళ్లపల్లికి చెందిన రైతుల పొలాలను రక్షించాలని కోరుతూ బుధవారం డిప్యూటీ తహసీల్దార్ రాకేశ్‌కు బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పంటపొలాల నుంచి రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మించడం వల్ల గ్రామంలోని 100 ఎకరాల వ్యవసాయ భూమి భూములు కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పిల్లలకు భవిష్యత్తు లేకుండా పోతుందని, గ్రామంలోని చాలామంది రైతులు పట్టభూములు కోల్పోతే ఎలాగని అన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నామని వాపోయారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వెంకటేశ్‌గౌడ్, జంగయ్య, శంకరయ్య, రవీందర్‌రెడ్డి, మల్లేష్, నర్సింహులు, బాలరాజు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

కందుకూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో మహేశ్వరం ప్రాజెక్టుకు చెందిన అంగన్‌వాడీ టీచర్ల మహాసభను సీఐటీయూ మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీచర్లకు చాలీచాలని వేతనాలిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నట్లు తెలిపారు. మహేశ్వరం ప్రాజెక్టు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చంద్రమోహన్ తెలిపారు. అధ్యక్షురాలిగా లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఎస్. సుమతి, కోశాధికారిగా తేజ, ఉపాధ్యక్షురాళ్లుగా వీరమళ్ల యశోద, మంజుల, రాధిక, అనులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కవిత, శేఖర్, యాదమ్మ, పుష్పలత, తదితరులున్నారు.

క్రైం కార్నర్

బైక్‌ను ఢీకొన్న వాహనం.. వ్యక్తి దుర్మరణం



రఘువీర్ (ఫైల్)

కొందుర్గు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): బతుకుదెరువు కొరకు మండల పరిధిలోని రేగడిచిల్కమర్రికి వచ్చిన రఘువీర్(35) బుధవారం గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. బుధవారం కొందుర్గు వైపు బైక్‌పై వెళ్తుండగా మహదేవ్‌పూర్ చెరువు కట్ట మీద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. రఘువీర్ బావమరిది కళ్యాణ్ కొందుర్గు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా, రఘువీర్ స్వస్థలం ఏపీలోని బాపట్ల జిల్లా బలికొర్వ మండలం, కొప్పరపాలెం గ్రామం. అతడు రేగడిచిల్కమర్రి గ్రామశివారులోని ఫామ్‌హౌస్‌లో మేస్త్రీ పని చేస్తుండగా కొందుర్గు శివారులో ఓ సైట్ ఉందని వెళ్తున్న క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్‌నాయక్ తెలిపారు

విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రీ..

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి పోచారం గ్రామంలో బుధవారం ఓ ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా తాపీమేస్త్రీ ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. ఏపీలోని ఒంగోలుకు చెందిన శివ నాగరాజు, శివ దుర్గ, రవి తాపీ పనిచేసేవారు కొంతకాలం క్రితం వచ్చి తుర్కయాంజాల్‌లో నివాసముంటూ ఇంటి నిర్మాణం పనులు చేస్తున్నారు. కాగా, పోచారంలో అందెల అయిలయ్య ఇంటి నిర్మాణం పనుల్లో భాగంగా గోవ కర్రలు కట్టే క్రమంలో నాగరాజు(40) ఓ ఇనుప రాడ్‌ను పక్కకు తొలగిస్తున్న సమయంలో అది ఇంటి ముందున్న 11కేవీ విద్యుత్ తీగలకు తగిలింది. దాంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని పక్కకు తప్పించే ప్రయత్నంలో శివ దుర్గ, రవిలకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. నాగరాజును ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఇబ్రహీంపట్నం సీహెచ్‌సీలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

30 మేకల అపహరణ

చౌదరిగూడ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): 30 మేకలు అపహరించుకెళ్లిన ఘటన జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై విజయ్ కథనం మేరకు.. పెద్దఎల్కిచర్లకు చెందిన వెంకటయ్య అదే గ్రామానికి చెందిన జలీల్ వద్ద భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయంతోపాటు మేకలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం తనకున్న 60మేకలను సాయంత్రం కొట్టంలో ఉంచి ఇంటికి వెళ్లాడు. బుధవారం ఉదయం వచ్చి చూసేసరికి కొట్టంలో 30 మేకలు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికాడు. గుర్తు తెలియని వ్యక్తులు మేకలను అపహరించుకెళ్లినట్లు బాధితుడు వెంకటయ్య వాపోయాడు. ఈమేరకు ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ తెలిపారు.

అక్రమంగా గోవుల తరలింపు.. డీసీఎం సీజ్

నందిగామ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అక్రమంగా గోవులను తరలిస్తునన డీసీఎం(టిజి12టి 2856)ను హిందూ జనజాగృతి సమితి సభ్యుడు రఘువీర్‌సింగ్ అడ్డుకొని నందిగామ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. నందిగామ పోలీస్‌స్టేషన్ పరిధి బైపాస్‌రోడ్డులో దాదాపు 32 గోవులను తరలిస్తున్న డీసీఎంను పట్టుకొని పరిశీలించి గోవులను హైదరాబాద్ జియాగూడలోని శ్రీ సమర్థ గోశాలకు తరలించారు. కాగా, గోవులను ఏపీలోని విజయవాడ, ఏలూరుతో పాటు రంగారెడ్డి జిల్లా సర్దార్‌నగర్ పశువుల సంత నుంచి తరలిస్తున్నట్లు గుర్తించారు. హైదరాబాద్ కిషన్‌బాగ్‌కు చెందిన ఖలీల్, డీసీఎం డ్రైవర్ సయ్యద్ అక్బర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. అక్రమంగా గోవులను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందు సంఘాలతో పాటు, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

యువకుడి అదృశ్యం



పవన్‌కళ్యాణ్ (ఫైల్)

షాబాద్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): యువకుడు అదృశ్యమైన ఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి కథనం మేరకు.. మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన బండారు పవన్‌కళ్యాణ్(25) ఈనెల 8న బయటకి వెళ్లివస్తానని రాలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. అతను ఇంట్లో నుంచి వెళ్లినప్పుడు క్రీమ్ కలర్ టీషర్ట్, బ్లూకలర్ జీన్స్ వేసుకున్నాడు. ముఖం కోళగా, రంగు ఛామనఛాయ, ఎత్తు 5.4, తెలుగు, హిందీ భాషలు మాట్లాడుతాడని తల్లి బండారు శోభారాణి ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సాయిరెడ్డి చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

'సెట్రిస్' సేవలు అభినందనీయం

కొత్తూర్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): సెట్రిస్ సంస్థ సేవలు అభినందనీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. మున్సిపాలిటీలోని కొత్తూర్‌తండా సమీపంలో గల సాయిరెడ్డి చెరువును సీఎస్ఆర్ ద్వారా సెట్రిస్ సంస్థ మరమ్మతులు చేపట్టింది. ఈమేరకు పనితీరును పరిశీలించిన ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 4వ వార్డులో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. తిమ్మాపూర్-స్టేషన్ తిమ్మాపూర్ మధ్య నిర్మించబోయే బైపాస్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెట్రిస్ సంస్థ సీఎస్ఆర్ ద్వారా చెరువు కట్టను బండింగ్ చేసి, వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. తిమ్మాపూర్-స్టేషన్‌తిమ్మాపూర్ బైపాస్ రోడ్డు సర్వే పనులు పూర్తి కాగానే నిధులు మంజూరు చేయిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, నాయకులు ఏనుగు జనార్ధన్‌రెడ్డి, ఇందూరి శ్రీనివాస్, నవీన్‌చారి, కర్రోళ్ల సురేందర్, గోవింద్‌నాయక్, పాశం శ్రీను, అంజినాయక్, జె. భార్గవ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ వనరుల పెంపుతో జీపీల అభివృద్ధి

ఆమనగల్లు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకమని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు స్థానికంగా పంచాయతీ ఆదాయాల పెంపు దిశగా కార్యాచరణ రూపొందించుకుంటే ప్రగతి ఆశించిన రీతిలో సాధ్యపడుతుందన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎస్కే రావు ఆడిటోరియంలో బుధవారం 19 రాష్ట్రాలకు చెందిన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పంచాయతీరాజ్ సీనియర్ కన్సల్టెంట్లతో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ద్వారా గ్రామ పంచాయతీలకు ఉన్న అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రొఫెసర్లు దిలీప్‌కుమార్ పాల్, అంజన్‌కుమార్ బాంజీయా, తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహారెడ్డి

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు



చౌదరిగూడ : అవార్డులందుకున్న టీచర్లతో డీఈవో



కందుకూరు : అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు కృష్ణ

కొందుర్గు/కందుకూరు/యాచారం/చౌదరిగూడ/ఆమనగల్లు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో బుధవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిలు అవార్డులు అందజేశారు. కొందుర్గు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు దశరథ్, ఉపాధ్యాయురాలు హిమబిందు, ముట్పూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు దేవేందర్ రెడ్డి, తంగెళ్లపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు అనురాధ, లాలాపేట్ పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్‌లు అవార్డులు అందుకున్నారు. అలాగే కందుకూరు మండలంలోని నేదునూరు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కృష్ణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్నారు. కృష్ణను తోటి ఉపాధ్యాయులు అభినందించారు. టీచర్లు ఎండీ బషీర్, హసునొద్దీన్, తదితరులు ఉన్నారు. యాచారం మండలం గున్‌గల్ మోడల్ స్కూల్‌కు చెందిన యాదగిరి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. డీఈవో సుశీందర్‌రావు ఆయన్ను సత్కరించారు. ఈమేరకు ప్రిన్సిపాల్ లావణ్య జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. డీఈవో సుశీంద్రరావుచే సన్మానం పొందారు. పీర్జాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సరిత, చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు శివలింగమ్మ, చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలకు చెందిన శంకర్ గౌడ్, పెద్దఎల్కిచర్ల పాఠశాలకు చెందిన కృష్ణలు అవార్డులు అందుకున్నారు. అలాగే ఆమనగల్లు మండలానికి చెందిన సుభాష్, శ్రీనివాసచారి, సంతోషలు అవార్డులందుకున్నారు. ఆమనగల్లు ఎంఈవో పాండు వారిని అభినందించారు.

ఉత్తమ ఎంఈవోగా లక్ష్మణ్‌నాయక్

షాబాద్ : ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో బుధవారం ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యల సమక్షంలో జిల్లా ఉత్తమ ఎంఈవోగా అవార్డు అందుకున్న లక్ష్మణ్‌నాయక్, ఉత్తమ ఉపాధ్యాయులు రోహినామొయిన్-ఎస్ఏ(సర్దార్‌నగర్ పాఠశాల), రమేష్‌కుమార్, ఎస్ఏ-(పోతుగల్), దశరథరెడ్డి-ఎస్ఏ(మన్‌మర్రి), సత్యనారాయణ-ఎస్ఏ(షాబాద్), శైలజ-జీఎస్టీ(నాగర్‌కుంట)లను సన్మానించి, అవార్డులు అందజేశారు.

జానారెడ్డిని కలిసిన అనంతరెడ్డి



ఆమనగల్లు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి కందూరు జానారెడ్డిని బుధవారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని జానారెడ్డి సూచించినట్లు అనంతరెడ్డి పేర్కొన్నారు.

ఎల్వోసీ అందజేత



ఎల్వోసీ అందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

నందిగామ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మామిడిపల్లికి చెందిన మహమ్మద్ గౌసపాషా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ కోసం ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని కుటుంబ సభ్యులు సంప్రదించగా ఆయన స్పందించారు. ఈమేరకు రూ.2.50 లక్షల ఎల్వోసీని బుధవారం గౌస్‌పాషా కుటుంబసభ్యులకు తన స్వగృహం మామిడిపల్లిలో అందజేశారు. శేరి శ్రీనివాస్, సత్యనారాయణ, రమేష్‌గౌడ్, తదితరులున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



చేవెళ్ల, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): జీవో 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి వేతనాలు అందించడం అభినందనీయమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశంను బుధవారం సన్మానించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గంగారం నరేష్, సీహెచ్ నరేష్, ఉపాధ్యక్షుడు దస్తగిరి, జనార్దన్, వెంకయ్య తదితరులు ఉన్నారు.

సంక్షిప్తంగా..

ఆదిభట్ల : ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్‌కు చెందిన జంగిలి అరుణ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు బుధవారం రూ.30వేల ఆర్థికసాయం చేశారు.

కేశంపేట : తొమ్మిదిరేకులకు చెందిన నాగిళ్ల బాల్‌రాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై.రవీందర్ యాదవ్ ఆయన్ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కడ్తాల్ : రాజీవ్ యువవికాసం పథకం కింద యూనిట్లను గ్రౌండింగ్ చేసి నిధులు విడుదల చేయాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్‌లు ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీడీవో సుజాతకు స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

తలకొండపల్లి : తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్‌గా మహ్మద్ అబ్దుల్ రెహమాన్ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీకాంత్ సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.

తలకొండపల్లి : జీఎస్టీ కొత్త స్లాబ్ రేట్లపై హర్షిస్తూ మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శానమోని పాండు, పెరుమాళ్ల రాజు, పద్మ అనిల్, తదితరులున్నారు.

టీచర్లు మార్గ నిర్దేశకులు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

తలకొడపల్లి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు సమా జ మార్గ నిర్దేశకులని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ అన్నా రు. వెల్జాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం పుర స్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు నసీమ్ సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రెహమాన్, బీజేపీ నాయకుడు శేఖర్‌రెడ్డి, హెచ్ఎం కేశవులు, తదితరులు పాల్గొన్నారు.